వాయిస్
హైదరాబాద్
మంగళవారం 6 అక్టోబరు 2026



## పంట ఎండిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం ఇవ్వాలి

### ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

శివ్వంపేట,అక్టోబర్ 5 వాయిస్ టుడే : రైతులు సాగుచేసిన పంటలకు సక్రమంగా కరెంట్ ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు హరిగోశ పడుతున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం శివ్వంపేట మండలం గంగాయిపల్లి గ్రామంలో రైతులు గొల్ల భిక్షపతి యాదవ్, పెద్ద దాసరి రవిలకు చెందిన ఎండిపోయిన సుమారు 6 ఎకరాల వరి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి రైతులతో మాట్లాడగా విద్యుత్ సక్రమంగా అందక పెట్టుబడులు పెట్టినా పంటలు ఎండిపోయాయని, ఒక్కొక్కరం రెండు నుంచి మూడు ఎకరాల వరకు నష్టపోయామని రైతులు ఎమ్మెల్యేకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతుల పేర్లతో జాబితా రూపొందించి, ఉన్నత అధికారులకు నివేదిక అందించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది దొంగ ప్రభుత్వం అని సింగరేణి బొగ్గును అమ్ముకుంటూ నాణ్యత లోపించిన బొగ్గుతో విద్యుత్ తయారు చేయడంతో లో ఓల్టేజి సమస్యలు ఉత్పన్నమై ట్రాన్స్ ఫార్మర్లు అలాగే మోటర్లు కాలిపోతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కనీసం 6 నుంచి 7 గంటలు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేకపోతుందని, దీంతో వందనాలు ఎకరాలలో పంటలు ఎండిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు చివరి దశలో ఉన్నందున నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని, విద్యుత్ సమస్యతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని సునీత రెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పవన్‌కుమార్ గుప్తా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచులు ప్రవీణ్‌గౌడ్, నారాయణరావు, బానోత్ కవిత, బీఆర్ఎస్ నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, జగన్‌రెడ్డి, లాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేస్తాం

శ్రీకాళహస్తి ( వాయిస్ టుడే) అక్టోబర్ 05: శ్రీకాళహస్తి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సత్తా చాటాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మండల విస్తృత స్థాయి సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ప్రతి వార్డు, గ్రామంలో ప్రజాదరణ కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి వారి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ బెదిరింపులకు కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ శ్రేణులకు తాను అండగా ఉంటానని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జగనన్న హయాంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే లక్ష్యమని పేర్కొన్నారు

కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బర్రి సుదర్శనరెడ్డి, మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, చెలికం నాగరాజురెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, యుగంధర్‌రెడ్డి కందాటి, సురేంద్రయాదవ్, గంగిరెడ్డి, భానుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## జనసేనలో సత్రావాడ ప్రవీణ్‌కు సన్మానం

శ్రీకాళహస్తి( వాయిస్ టుడే)అక్టోబర్ 05 శ్రీకాళహస్తి: జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన సత్రావాడ ప్రవీణ్‌ను పానగల్‌లోని ఆయన కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ. ప్రవీణ్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజల సహాయ సహకారాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొత్వాల కిరణ్‌రాయల్, కొత్తపేట సాయి, కళ్యాణ్‌రామ్, సుజిత్ యాదవ్, ఎస్.కె. రెహమాన్, కిరణ్ యాదవ్, సంతోష్‌కుమార్ యాదవ్, అరుణ్‌రాయల్, కిషోర్‌రెడ్డి, చైతన్య, మౌళి, జగదీష్, ఈశ్వర్, తేజ, మోక్ష తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సేవా జ్యోతి యాత్రను విజయవంతం చేయాలి

### 7న హుస్నాబాద్ నుంచి సిద్దిపేటకు బైక్ ర్యాలీ

### సేవా జ్యోతి యాత్ర కన్వీనర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న సేవా జ్యోతి యాత్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని యాత్ర కన్వీనర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అక్టోబర్ 7వ తేదీ ఉదయం 9 గంటలకు హుస్నాబాద్ పట్టణం నుంచి సిద్దిపేటకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణంలో ఉదయం 11 గంటల సమయంలో దాదాపు దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో ఒకేసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా వీక్షించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దేశ సామాజిక భద్రత, ఆర్థిక భద్రతతో పాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంశాలపై ప్రధానమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. అలాగే నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సంపూర్ణ ప్రజా సేవను పురస్కరించుకుని చేపడుతున్న కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సేవా జ్యోతి యాత్ర కన్వీనర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో పాటు సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, ఖమ్మం వెంకటేశం తదితరులు పాల్గొననున్నారు. బైక్ ర్యాలీకి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరై సేవా జ్యోతి యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు తిరుపతి నాయక్ రాష్ట్ర మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమార్ స్వామి ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు బొమ్మ గాని సతీష్ మాజీ కౌన్సిలర్ దొడ్డిశ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటి నరేష్ అన్ని మండలాల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ రామంచ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ మార్పురీ శ్రీకాంత్ తగరపు లక్ష్మణ్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## "నూతన సాంకేతికతను పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలి

### బీవీఆర్ఐటీలో ఎం.టెక్ నూతన విద్యార్థులకు ఘనంగా ఇండక్షన్ కార్యక్రమం

నర్సాపూర్) అక్టోబర్ 5 (వాయిస్ టుడే) : విద్యార్థులు పరిశ్రమలతో అనుసంధానమై నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలని విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె. విష్ణు రాజు సూచించారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఎం.టెక్ ప్రథమ సంవత్సరం నూతన విద్యార్థుల కోసం ఇండక్షన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కె. విష్ణు రాజు మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసిస్తూ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. బీవీఆర్ఐటీ పూర్వ విద్యార్థుల సహకారం, అనుభవాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల ఇప్పటికే పలు ప్రముఖ పరిశ్రమలు, ఈవీటీ టెక్నాలజీస్, ఇంజనీరింగ్ డిజైన్ సంస్థలతో అకడమిక్--ఇండస్ట్రీ భాగస్వామ్యాలను కొనసాగిస్తోందన్నారు. ఈ భాగస్వామ్యాల ద్వారా ఎం.టెక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దేశంలోని ప్రముఖ ఐఐటీలతో పరిశోధన, అకడమిక్ సహకారాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక పరిశోధనా ప్రయోగశాలలు, ఇతర సదుపాయాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ ఉన్నత విద్య ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టరల్ పరిశోధనల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు విద్యార్థులు పాల్గొన్నారు.ం



## ఘనంగా గురుదాస్ కామత్ జీ జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి( వాయిస్ టుడే) అక్టోబర్ 05. శ్రీకాళహస్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ,నిత్యావసర సరుకుల పంపిణీ శ్రీకాళహస్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ దివంగత మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ నాయకులు గురుదాస్ కామత్ జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో, తిరుపతి జిల్లా క్రిస్టియన్ మైనారిటీ నాయకులు కె.సి. ప్రేమసుందరం అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుదాస్ కామత్ జీ చిత్రపటానికి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు ఎన్. బత్తయ్య, పాస్టర్ సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గురుదాస్ కామత్ జీ సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యక్రమంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేపట్టారు.

## బతుకమ్మ నిమజ్జనం ఘాట్‌కు ఏర్పాటు చెయ్యాలి




రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో ఒకటవ వార్డు రెండవ వార్డ్ లకు చెందిన మహిళలు పురపాలక సంఘం కమీషనర్ మనోహర్ గౌడ్ కు జెన్మయ్య చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చెయ్యాలని ప్రజావాణి లో పిర్యాదు చేశారు, ఒకటవ వార్డులో జెన్మయ చెరువు లో గతంలో బతుకమ్మల నిమజ్జనం జరిగేది కానీ అందుకు విరుద్ధంగా పట్టణం అవతల ఉన్న పెద్ద చెరువులో బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమం చెయ్యడం వలన మహిళలకు చాలా ఇబ్బంది మారుతుంది దాదాపు మూడు కిలోమీటర్లకు పైగా కాలినడకన బతుకమ్మ ను ఎత్తుకుని రావడం అతి కష్టం అవుతుంది కాగా మూడు ,తొమ్మిది ,రెండు ,ఎనిమిది ఒకటవ వార్డులకు అనుకులంగా అతి తక్కువ దూరం ఉండే జెన్మయా చెరువు వద్ద రెండవ బతుకమ్మ నిమజ్జనం కు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మహిళలో పాల్గోన్నారు

## పెద్దతండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుగులోతు నరసింహ నాయక్



వాయిస్ టుడే ప్రతినిధి హుస్నాబాద్ ప్రతినిధి : పెద్దతండా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా గుగులోతు నరసింహ నాయక్ ఎన్నికయ్యారు. అక్కన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా నరసింహ నాయక్‌ను ఎంపిక చేశారు. తన ఎన్నికకు సహకరించిన పెద్దతండా గ్రామ సర్పంచ్ డాక్టర్ తిరుపతి నాయక్‌కు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్‌కు నరసింహ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులతో కలిసి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండేళ్లు దాటితే ధ్రువీకరణ పత్రాలు కోర్టు నుంచే..

### – జనన మరణ ధ్రువీకరణ పత్రాలకు నూతన నిబంధనలు

### – సిబ్బంది నూతన నిబంధనలు పాటించాలి



పుల్కల్: నూతన నిబంధనల ప్రకారం జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పుల్కల్ తహసీల్దార్ కృష్ణ సూచించారు. సోమవారం తాహసీల్దార్ కార్యాలయంలో జిపిఓలు, ఆర్ఐలు, ఇతర సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. రెండు సంవత్సరాలు దాటిన జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలను తహసీల్దార్ కార్యాలయం నుండి నేరుగా జారీ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జననం లేదా మరణం జరిగిన తేదీ నుంచి రెండు సంవత్సరాల లోపు ఉంటే సంబంధిత తహసీల్దార్/ఆర్డీఓ కార్యాలయం ద్వారా నిబంధనల మేరకు ధ్రువీకరణ పత్రం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు దాటిన అనంతరం జనన, మరణ ధ్రువీకరణ పత్రం పొందాలంటే కోర్టు నుంచి అనుమతి లేదా ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. నూతన నిబంధనలను ప్రతి ఒక్కరూ పూర్తిగా తెలుసుకుని, వాటికి అనుగుణంగానే ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాల జారీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారుల నుంచి అవసరమైన ఆధారాలను సేకరించిన అనంతరమే ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ధ్రువీకరణ పత్రాలు జారీ చేయకుండా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




## అమనగల్లు పాఠశాలలో షీ టీంపై విద్యార్థులకు అవగాహన

వేములపల్లి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు, షీ టీం సీఐ మంజుల సూచనల మేరకు మిర్యాలగూడ షీ టీం ఆధ్వర్యంలో సోమ వారం వేములపల్లి మండలం అమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ షీ టీం హెడ్ కానిస్టేబుల్ మహ్మద్ మౌజీస్ హుస్సేన్, కానిస్టేబుళ్లు రాజేశ్వరి, మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై చట్టపరమైన చర్యలు, సైబర్ క్రైమ్ మోసాలు, ఆన్ లైన్ అప్రమత్తత, విద్యార్థినులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నిర్మూలన, ద్విచక్ర వాహనంపై హెల్మెట్, ఫోర్ వీలర్ లో సీట్ బెల్ట్ ఆవశ్యకత, డయల్ 100, షీ టీం వాట్సాప్ నంబర్ ద్వారా ఫిర్యాదు చేసే విధానంపై వివరించారు.

ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మౌజీస్ హుస్సేన్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే భయపడకుండా షీ టీంను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. యోగేశ్వర్,ఉపాధ్యాయులు ఎండీ అబ్బాస్ అలీ, కే. సైదులు, ఎండీ గౌసు, ఎం. శ్రీనివాసరావు, పి. వినయ్ కుమార్, పి. రవి, ఎన్. జయమ్మ, ఏ. పుల్లయ్య, ఏ. పద్మ, వల్లపుదాసు వెంకన్న, ఎన్.మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**